సంక్రాంతి వస్తే రైతులకు పండుగ.

ఉగాది ఊరంతా పండుగ

దీపావళి వస్తే మీకూ నాకూ, దేశానికంతకూ పండుగ.

వరదలొస్తే – వరదాచారికి పెద్ద పండుగ! సంక్రాంతంత సరదా ఉగాదంత ఉత్సాహం! దీపావళంత కోలాహలం!

ఆర్. ఐ. (రెవెన్యూ ఇన్‌స్పెక్టరు) నుండి డిప్యూటీ తాసిల్దారు వరకూ ఎదిగేందుకు ముప్పై ఏళ్ళు పట్టింది. ఈ ముప్పై యేళ్ళలోనూ రెండంతస్తుల భవనాలు మూడూ, ముప్పై ఎకరాల మామిడి తోట, మూడొందల కాసుల బంగారం, ఐదు లక్షల బ్యాంకు డిపాజిట్లు – వేరు వేరు పేర్లతో వేర్వేరు ఊళ్ళలో పొగడ్డాయ్. ఏతావాతా

తన సీటు నెంబరు వెతుక్కుంటూ వెళ్ళేసరికి వరదాచారికి పులిబోనులో తల దూర్చినంత పని అయింది. తన సీటు సరిగ్గా కలెక్టరుగారి పక్క సీటులో పడింది. కలెక్టరుగారి ముందు నిలబడేందుకు కూడా వణికిపోయే ఉద్యోగి, సమాన హోదాలో అతడి పక్కన కూచోవటమా?

వరదాచారికి కొన్ని నరాలు తెగిపోయినట్లైంది. ముచ్చెమటలు పోస్తుండగా కలెక్టరుగారికేసి వంగి, "సార్! నేను ఫలానా. మా బంధువొకడు హైదరాబదులో చనిపోయాడు. అర్జంటుగా వెళ్ళవలసొచ్చింది. అందుకే యిలా బయలుదేరాను" అన్నాడు సంజాయిషీగా.

"సీటు నెంబరెంత?" అడిగాడు కలెక్టరు.


"ఇదే..." అన్నాడు నంగిగా వరదాచారి.

"దెన్ సిట్ డౌన్" అన్నాడు కలెక్టరు.

అయినా కలెక్టరు పక్కన కూచునే దమ్ములు లేకపోయినై వరదాచారికి. అలాగే నిలబడి ఉండిపోయాడు.

"సిట్ డౌన్ ఐ సే!" అన్నాడు కలెక్టరు.

అతడి ముఖంలో కొంత చిరాకు కూడా గమనించాడు వరదాచారి. ఇక గత్యంతరం లేక సీటుకు ముందు భాగాన నడుం ఆన్చి, ముందు సీటు రెండు చేతుల్తో పుచ్చుకొని భయంగా కూచున్నాడు.




ఎయిర్ హోస్టెస్ తెచ్చిన స్నాక్స్ ముట్టుకోలేదు. చేతులు వణుకుతై- పైగా తిన్నా లోపలకు దిగవు.

ఆశగా వాటి వంక చూస్తూ- "ఎదవనాయాలు ఇందులోనే సావాలా" అని కలెక్టర్ని లోపలే తిట్టుకున్నాడు.

ఆ గంటసేపూ కలెక్టరు మాట్లాడలేదు. ఏదో పుస్తకం చదువుకుంటూ కూర్చున్నాడు.

దిగిపోయేముందు, "నమస్కారం... వస్తా సార్!".. అని హడావుడిగా విమానంలోంచి కిందకు దిగాడు వరదాచారి. స్వేచ్ఛగా గాలిపీల్చుకున్నట్టయింది. 'అమ్మయ్య!' అనుకున్నాడు.

పెళ్ళిలో-

"ఈ ఫ్లైట్‌లో వచ్చాను. ట్రైన్‌లో వద్దామంటే టైమ్‌లేదు. మా కలెక్టరుగారు కూడా నాతో పాటే వచ్చారు. 'రా ఆచారీ! సరదాగా నాతో ఫ్లైట్‌లో వచ్చేయ్' అన్నాడు. అలాగే ఆయనే దగ్గిరుండి నాకు ఆయన పక్కసీటు వేయించాడు. నేనంటే ఒల్లమాలిన అభిమానంలే" అని బంధువులతో చెప్పుకుని మురిసిపోయాడు. కాని, ఎయిర్ హోస్టెస్ తెచ్చిన తినుబండారాలు ఆరగించి ఎంజాయ్ చెయ్యలేకపోతినే అన్న బాధ అతణ్ణి చాలాకాలం వదిలిపెట్టలేదు.

ఇది జరిగిన సరిగ్గా పదిహేను రోజులకు కలెక్టరుగారు రమ్మన్నారంటూ కబురు వచ్చింది వరదాచారికి. అతడి

ప్రాణాలు పైకి లేచి పోయినై!

ఎందుకు రమ్మన్నట్టు?

'విమానంలో తిరిగేందుకు డబ్బెక్కడ్నించి వచ్చింది? అంత తాహతు నీకెక్కడిది?' అని తిట్టేందుకా?

లేక ఇంకా చాలా మందిని రమ్మని, వారితోపాటు తననీ రమ్మన్నారా?

ఏ విషయమూ అర్థం కాక, మతిపోతూండగా, సరిగ్గా పదకొండు గంటల సమయంలో కలెక్టరుగారి ముందు చేతులు కట్టుకుని నిలబడ్డాడు వరదాచారి.

కలెక్టరు చూస్తున్న కాగితాల్లోంచి తలపైకెత్తి, "యస్.. యువర్ నేమ్?" అనడిగాడు.

వరదాచారికి వళ్ళంతా కంపర మొచ్చేసింది.

"ఆచారి సార్.... వరదాచారి... యస్. వరదాచారి, డి.టి. పాయకరావుపేట సార్" అన్నాడు తొట్రుపడుతూ.

"హౌలాంగ్ ఆర్‌యు హేర్" అడిగేడు కలెక్టరు.

"సార్!" అన్నాడు వరదాచారి మరింత కంగారు పడుతూ! కలెక్టరేమన్నాడో సరిగా వినిపించలేదో, ఇంగ్లీషులో ఆ మాత్రం ప్రవీణ్యం లేదో:-

"అక్కడ ఎంతకాలం నుంచి పని చేస్తున్నావ్?"

"సార్... రెండేళ్ళు.. సంవత్సరం తొమ్మిదినెలలు..."

"యూకెన్‌గో??" అని విసురుగా మళ్ళీ కాగితాలు చూసుకోవటం మొదలెట్టాడు కలెక్టరు.

వరదాచారికి సర్వీసులో మొదటి సారిగా ముచ్చెమటలు పోసినై.

కలెక్టరు తనను ఎందుకు పిలిచినట్లు? ఎక్కడ పని చేస్తున్నాడో తెలిసే కదా కబురు చేసింది.. తెలిసి ఎందుకు రమ్మన్నాడు? ఎంతకాలంగా అక్కడ పని చేస్తున్నావ్ అని ఎందుకు అడిగాడు?... ఈ మాత్రం దానికి ఇక్కడకు ఎందుకు రమ్మన్నాడు. రికార్డుల్లో ఉండదా?... నాముఖం చూసేందుకా? చూసి ఏం చేస్తాడు? ఫ్లైట్‌లో ఎలా వెళ్ళావ్ అనన్నా కనీసం అడగలేదు... ఎందుకు రమ్మన ట్టు?... ఎందుకు?.... ఎందుకు....?

# విమానంలో వరద

## గోవిందరాజు శ్రీనివాసమూర్తి కథ

చమటలు తుడుచుకుంటూ బయటకొచ్చి, కలెక్టరు పి.ఎ. వద్దకు వెళ్ళి, "దొరగారు నన్నెందుకు రమ్మన్నారు?" అని అడిగాడు.

"ఏమో! నాకేం తెలుసు.. మీరే లోపలికెళ్ళొచ్చారుగా" అన్నాడు పి.ఎ.

వరదాచారికి మరిక ఏం చేయాలో పాలుపోలేదు.

మరో ఆర్నెల్ల కాలంలో తన పదవీకాలం ముగుస్తుంటే, ...ఈ ముప్పై ఏళ్ళ సర్వీసులోనూ ఇలా వళ్ళు జలదరించే సన్నివేశం తను ఎదుర్కోలేదు. కలెక్టరు నానా చివాట్లు పెట్టినా ఇంత కంగారు పడి ఉండకపోను. అతి తక్కువ మాటల్తో ఇలా తన్ని పక్క కొట్టించడం అతడికి సాధ్యమయింది.

కలెక్టరంటే అంతులేని కోపం కూడ వచ్చింది.

'ఈడి సంగతి సూడాల. ఇయాళే ఓ కాగితం ముక్కపై వోడికి కొట్టాల' అనుకున్నాడు వరదాచారి.

ఇప్పుడే ఒక సందేహం వచ్చి వెన్నులోంచి చలి మొదలయింది వరదాచారికి.

'ఎవడన్నా ఎదవకాని తన మీద పిటీషనేశాడా?'

ఈ సందేహం రాగానే అతడి పళ్ళు బిగుసుకుపోయినై... నరాలు స్వాధీనం తప్పినై. అయినా తమాయించుకునఅనడు.

'ఆహా ఏం చేస్తాడు కలెక్టరు?.. ట్రాన్స్‌ఫర్ ...అంతేగా! ... ఈ ఊరు కాకపోతే మరో ఊరు.. ముప్పై ఏళ్ళలో ఎన్నాళ్ళిలా తిరుగలేదు. ఆర్నెల్లు కళ్ళుమూసుకుంటే జరిగిపోద్ది. కాని ఒక్కటే కోరిక. ఈ ఆర్నెల్లలోనూ ఒక్క తుఫాను, ఒక్క వరద వచ్చేట్టు దీవించు భగవంతుడా... అంతకన్నా ఏమీ కోరను...' అని మనసులో ఆ భగవంతుడికి వేయి దండాలు పెట్టుకున్నాడు.

వరదాచారి కోరుకున్నట్లు వరద రాలేదు.

తుఫాన్ అంతకన్నా రాలేదు.

అయితే వరదాచారి జీవితంలో ప్రళయబీభత్సమే తాండవ నృత్యం చేసింది.

బెజవాడలోని ఇల్లూ, పాయక రావు పేటలోని ఇల్లూ, హైదరాబాదులోని ఇల్లూ, బంధువుల ఇళ్ళూ, కొడుకు ఇల్లూ అన్నీ ఏక కాలంలో రైడ్ చేసి సోదా చేశారు ఎ.సి.బి. వాళ్ళు. డిపాజిట్ రసీదులూ, డాక్యుమెంట్లూ, ప్రామిసరీనోట్లూ, బంగారం, క్యాషూ - కొన్ని లక్షల విలువ చేసేవి స్వాధీనం చేసుకున్నారు.

చెప్పొచ్చేదేమంటే డబ్బు సంపాదించే ఒడుపులన్నీ అతగాడికి తెలుసు.

ఆప్త మిత్రు డొకడు, "ఇదెలా సాధ్యం - పూటకు గతి లేక ఉద్యోగంలో చేరిన వాడివి" అని అడిగితే, వేదాంతిలా చిరునవ్వు నవ్వి, "దేశం సుభిక్షంగా ఉంటే - మన నోట్లో మట్టేరా బాబూ - ఆర్నెల్లకో తుపానూ, మూణ్ణెల్లకో వరదా, ఏడాదికో భూకంపమూ వచ్చి దేశం కొట్టుకుపోతే - మనమింత వెనకేసు కోవచ్చు. దీపం ఉండగానే ఇల్లు చక్క పెట్టు కోవాలిరా నాన్నా" అని తన విజయ రహస్యం చెప్పాడు వరదాచారి.

కొడుకు అమధ్య సెలవులకు పెళ్ళాం పిల్లల్తో ఇంటి కొచ్చాడు. ఉద్యోగంలో చేరి మూడేళ్ళయింది కదా - ఎంత వెనకేశావ్ 'రాంబాబూ' అని కుశల ప్రశ్న వేశాడు వరదాచారి.

"ఏం లేదయ్యా ! ఐతం డబ్బులు ఇంటికే సాల్లటంలేదయ్యా! " అన్నాడు కొడుకు.

"ఎలా సరిపోతయ్ - సరిపోవు. రోజులు ముంది పోతున్నాయ్ ! జీతం మీద బతికేవేడివి. జీవితంలో ఎలా గ్గుకొస్తావురా? కాత్తి సెయ్యి యిటూ అ యా సాపాల. అందినంత పుంజుకోవాల. ఆ ఐద్య తెలీక పోతే, ముప్పై యేళ్ళు ఉద్యగం సేసినా, సిప్పెత్తు కోవాల "

"అది మా ఆఫీసులో వీలుపడదయ్యా. అడిగినా ఇచ్చే వాడు లేడు" అన్నాడు అమాయకంగా కొడుకు.

"ఆరెదవా ! ఐతే నేర్పినేడు సముద్రం మజ్జెన కూకోబెట్టినా, సహారా ఎడారి మజ్జెన కూకోబెట్టినా చేతులు తడిపించు కుంటాడు - మేడలు, మిద్దెలు కడతాడు. యెనకటికి ఒకతుంది.

ఇన్నావా?.. ఓ రాజుగారికి ఇద్దరు పెళ్ళాలంట. రోజూ అర్ధరాత్రి దాటేంత వరకూ చిన్నావిడ దగ్గరా, ఆ ర్వాత తెల్లారే దాకా పెద్దావిడ దగ్గరా ఉండేవారంట. తన కొలువులో కొలువు చేస్తున్న ఓ ఉద్యోగి లంచగొండి అని రాజుగారికి అనుమానం వేసి, అడ్ని ఊరిసివర ఘడియల గంటలు కొట్టేందుకు పెట్టారంట - అక్కడయితే డబ్బులు రాలవని. కాని మనోడేం తక్కువేడేంటి ? ఇమాలయాల మజ్జెన కూపోబెట్టినా డబ్బులు దండుకునే ఒడుపులు తెలీసినోడు. ఓ బ్రహ్మాండమయిన అయిడియా వేసేసేడు. అర్ధరాత్రి గంటను గంటాలస్యంగా కొడతానని చిన్నావిడ దగ్గిరా, గంట ముందు కొడతానని పెద్దావిడ దగ్గరా- డబ్బులు ఒడేసేవాడంట. సూశావా - మనం సంటే అలాగుండాల - ఎర్రి నాగన్నా ! ఏదీ వీలుకాదను కోకూడదు. అంతా మన సేతుల్లోనే ఉంది .. " అని కొడుక్కి ఉపదేశం చేశాడు వరదాచారి.

తండ్రి ఉపదేశం సబబుగానే తోచింది కొడుక్కి. సెలవులయ్యాక ఆఫీసుకు వెళ్ళి వెళ్ళగానే - తన వద్దకు వచ్చిన మొదటి పార్టీని వంద రూపాయలు కక్కమన్నాడు. వాడెళ్ళి పై వాడికి రిపోర్టిచ్చాడు. పైవాడు పిలిచి చేవాట్లు వేశాడు. వణికి పోయి కళ్ళలో నీళ్ళెట్టు కున్నాడు కొడుకు.


ఈ సంగతి తల్సిన వరదాచారి భార్యతో," వాడొట్టి జడ్డి వెదవాయ్ - ఒడుపు తెలీదు " అని భావగర్భితంగా నవ్వాడు.

"సీ - ఊరుకోండి. ఉన్నది వాడొక్కడేనాయ్ - మూడు తరాలకు కావల్సినంత వెనకేత్తిరి - ఇక వాణ్ణి కూడ యీ రొంపి లోకి దించు తారెందుకు ?" అని మందలించింది భార్య.

"పోయే ఎర్రి మొకవా ! " అని కులాసాగా తిట్టి, కొడుకుని వెంటనే రమ్మని ఉత్తరం రాశాడు వరదాచారి.

'సెలవు యియ్యలేదు అయ్యా !' అని తిరుగు టపాలో ఉత్తరం వచ్చింది కొడుకు వద్దనుంచి.

వెంటనే "ఫాదర్ సీరియస్ ... స్టార్ట్ ఇమ్మిడియేట్లీ " అని టెలిగ్రాం ఇచ్చాడు వరదాచారి.




అంతే ! మర్నాటికల్లా కొడుకు ముందున్నాడు.

"ఓరెదవా ! లేడికి లేచిం పరుగన్నట్టు, సెప్పి సెయ్యంగానే కన వాణ్ణల్లా డబ్బు లిమ్మంటే ఇదిగో - ఇ ఉంటుంది యవ్వారం. పార్టీని ముందు సెయ్యాల. పైవాడు ఎటువంటి వాడో ము తెల్సుకోవాల. కక్కుర్తి మనసయితే, రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే! .. గట్టి ము కొడుకయితే .. అదిగో ! - అ నేర్పుండాల. ఆడ్ని ముందు కోరలు పీ దానికో ఒడుపు ఉందిలే .. సాకసక్యంగా ఓ పిటీసను ఆడి మీద పెత్తే ఇక ఆ గొడవలో పడి ఆడు కొట్టుకు ఉంటాడు. మన పని మనం కానిచ్చు కో ... ఇలా తగులడు .. "అని కొడు ఆఫీసరు వివరాలన్నీ సేకరించి, తెలు ఓ పిటీషన్ తయారు చేసి, అప్పటి కప్పు పోస్టు చేశాడు వరదాచారి.

ఇక్కడ ఒక సంగతి చెప్పాలి.

తన ముప్పై ఏళ్ళ సర్వీసులో వరదాచారి పై ఆఫీసర్ల మీద సుమారు వ పిటీషన్ల పై చిలుకే తయారు చేసి - పం ఎంక్వయిరీ గొడవల్లో వాళ్ళు కొట్టు మిట్ట తున్నప్పుడు విజయోత్సాహంతో ఉర వేశాడు. అతగాడు పిటీషన్ వేశాడంటే దానికి తిరుగు లేదన్న మాటే.. ఎంక్వయిరీ ఆఫీసరు చేతుల్లో వాడు - ఆ ఆఫీసర చిక్కుకున్నట్లే లెఖ్ఖ ! బయట పడేందుకు కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు - లేక ఉద్యోగం ఊడి పోవచ్చు. వరదాచారికి ఎదురు తిరిగిన ఏ ఆఫీసరైనా - అతడి అంతే ! సుమారు పదిహేను మం ఆఫీసర్లను శంకరగిరి మన్యాలు పట్టిం ఘనత అతడి కున్నది.

ఎటువంటి వరదాచారయినా ఒక సందర్భంలో ఒక చిన్న తప్పు చేయకుండా ఉండలేదు.

ఒకసారి ఓ పెళ్ళికి వెళ్ళవ వచ్చింది. హైద్రాబాదుకి ట్రైన్ రిజర్వే దొరకలేదు. అందువల్ల, ప్లైట్‌లో వెళ్ళేంద నిర్ణయించుకుని, మొదటిసారి విమానం ఎ తన్మయత్వంలో ఎయిర్‌పోర్టుకు బయ దేరాడు వరదాచారి. గంటముందుగానే పెళ్ళి విమానం ఎక్కే టైము కోసం ఉత్కం

ఎదురుచూస్తూ, అక్కడ బు స్టాల్‌లోకి వెళ్ళాడు. అతడికి పుస్తకాలు చదవటం అలవాటు లేదు. చదివినా ర్ధంకావు. కేవలం కాలక్షేపానికే అలా వెళ్ళా . ఇక్కడే ఓ చిక్కు, అవాంతరం వచ్చిపడి ది. ఇటు తిరిగే సరికి కలెక్టరుగారు పుస్త లషాపులో ఎదురుగా కనిపించారు. ంళ్ళవడి, "నమస్కారం, సార్!" అన్నాడు వ రదాచారి.

ఆయన హుందాగా విరునవ్వ నవ్వాడు. అతను గుర్తు పట దో లేదో తెలియదు

తనసలు గవర్నమెంటు ద్యోగినని తెలుసో లేదో!

మళ్ళీ ఆయన తనవంక చూడటం కూడా గమనించాడు వరదాచారి.

గుర్తుపట్టాడేమో!... ఆ యనకూడ ఈ ఫ్లయిట్‌లోనే వెళ్తున్నాడా? లేక వర్నన్నా రిసీవ్ చేసుకునేందుకు వచ్చాడా?

వరదాచారి మనస్సంతా స్పెన్స్‌తో నిండిపోయింది.

మరో అరగంటలో స ్పెన్సంతా తొలగిపోయింది. ఆయన కూడా హైదరాబాదు వెడుతున్నాడు.

సెక్యూరిటీ చెక్‌లోంః వెళ్ళి, విమానం వేపు వెడుతూంటే వ రదాచారికి మొదటి విమానయానం తాలూక ఆనందం కాస్తా గాలిలోకి ఎగిరిపోయింది.

ఇంత చిన్న ఉద్యోగి విమానం ఎక్కటం కలెక్టరు చూస్తే, మరి నుమానం రాదూ?

కొడుకుని సస్పెన్షన్‌లో పె ట్టారు.

వరదాచారికి గుండె ఆగి పి.

అతడి ఇంటి గోడమీ ఎవరో కాగితం అంటించారు. దానిపీ ద తాటి కాయంత అక్షరాలు—

'క్రైమ్ విల్ నాట్ పే'

# తెలుగు

కంటిమిమా అధినాయకుడిని మేము
కనుగొంటిమి నేడు బంధుగణముల బ్రోచు మా
కొంపె నేత భాగ్యనగరమునున్న వాని
అందము ఒప్పుచు అంధ భక్త సమేతుడై
తెలివిగ కూర్చున్న మా తెలుగు తలతిక్కరాయుడిని
విభూతి తిలకుని, ఘన శబ్దగాత్రుని
తెలుగు రసము కురియు రసనగలవాని
కాషాయ వస్త్రములు మిరిమిట్లుగొలపగా
కపట దరహాస అస్త్రములు విసరగలిగిన వాని
ఘలు ఘల్లుమను తెలుగందెలు మ్రోగగా
తళుకు బెళుకుల తెలుగు వ్యాధి గలవాని
తెలుగు ఆవేశముల కాంతి ప్రజల కనుగప్ప
తెలుగు ప్రజ, కేంద్రము కుట్ర అని జడిపించు తెగువగల
పుడమిపై పామర ప్రజలనేలెడు వాని నాయకుని
పరమ అతి తెలివిగల పురుషుండైన అతెలుగు
అధినాయకుడిని
కంటిమి, కనుగొంటిమి, కంటగించుకొంటిమి. —అకవులు

